563) శంకరాభరణం

ప॥ ఊరకుండనీరా మమ్ము నుడికించకా । గారవించే నీ నవ్వు గాలమువో నాకు ॥

చ॥ చిఱుతనవ్వు నవ్వగా చెక్కునొక్కి యెత్తి నన్ను । కఱచేవు మరికొంత కారింపే కాదా ।
తఱి నీ మనసునకు దలచినట్లుండు । గుఱిగా నదివో నాకు గుండెలోని అమ్ము ॥

చ॥ మంచముపై నుండగాను మచ్చిక నావొద్ద బండి । ముంచి చేయివేసే వది మోపేకాదా ।
యెంచి నీకు జూడనది యిచ్చకమైనట్లుండు । తెంచరాని పొద్దు వొద్దు దిగులువో నాకు ॥

చ॥ భ్రమసి నేనుండగాను పట్టి నన్ను గాగలించి । తమకించే విది గొంత తగులే కాదా ।
అమర శ్రీవేంకటేశ ఆదరించి కూడితివి । చెమటలు నీకు గాని సేసలువో నాకు ॥